ప్రజాశక్తి

మంగళవారం 7 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నేటి నుంచి ప్రజారక్షణ భేరి

- అద్దంకి నుంచి నర్సరావుపేటకు రానున్న బస్సు యాత్ర
- పలుచోట్ల బహిరంగ సభలు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మూడ్రోజులపాటు పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాజకీయ ప్రచార జాతా మంగళవారం నుంచి మూడ్రోజులపాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరగనుంది. అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఈ ప్రజారక్షణ భేరిని చేపట్టింది.

కేంద్రంలో బిజెపి ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలు అవలంబిస్తున్నా ఆ పార్టీకే రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన అంటకాగుతున్నాయి. రాష్ట్ర విభజన తరువాత అమలు కావాల్సిన విభజన చట్టం హామీలు, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు, రామాయపట్నం పోర్టు అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విషయంలో బిజెపి నాయకత్వం రాష్ట్రానికి మొండి చేయిచూపినా మూడు ప్రధాన పార్టీలు ప్రశ్నించడం లేదు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీల భారం, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఏర్పాటు, పంటలకుమద్దతు ధరలు లేకపోవడం, నిత్యావసర వస్తువులధరలు భారీగా పెరగడం, పేద కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పాలకులు, ప్రధాన పార్టీలు స్పందించకపోవడాన్ని ఎండగడుతూ ప్రజా సమస్యలపై సిపిఎం చేపట్టిన ఈ యాత్ర కర్నూలు జిల్లా ఆదోని నుంచి గతనెల 30న ప్రారంభమైంది. జాతాకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ నాయకత్వం వహిస్తున్నారు. సిపిఎం

2లో

కరువు తీవ్రంగా ఉన్నా స్పందన శూన్యం

గుంటూరు విజయ్‌కుమార్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి

పల్నాడు జిల్లాలో కరువు తీవ్రంగా ఉన్నా ప్రభుత్వ స్పందన శూన్యం. సాగర్ ఆయకట్టులో ఈ ఏడాది ఖరీఫ్‌లో 60 శాతం భూమి సాగవ్వకున్నా ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదు. మిర్చి పంటకు బొబ్బర, తామర తెగులు వస్తున్నా గత ఐదేళ్ల కాలంలో తెగుళ్లను తట్టుకునే వంగడాలను రూపొందించడంలో ప్రభుత్వం దృష్టి సారించలేదు. వ్యవసాయ పనుల్లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వలసెళ్తున్నారు. వైద్యరంగాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని సిఎం జగన్ చెబుతున్నా పల్నాడు జిల్లాలో ఏ ఆస్పత్రిలో కనీసం కాన్పులు చేయలేని దుస్థితి నెలకొంది. చాలా ఆస్పత్రులు వైద్యులు, సిబ్బంది ఉండటం లేదు. కనీస సదుపాయాలు లేవు. ఇటీవల కారంపూడి నుంచి గురజాల, నర్సరావుపేటకు గర్భిణిని తిప్పిన ఘటన ఇందుకు ఉదాహరణ. సిఎం జగన్ ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేరలేదు. వరికపూడిశెల ప్రాజెక్టు, పేరేచర్ల-కొండమోడు రహదారి విస్తరణ, అభివృద్ధి, పల్నాడు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు ఇచ్చిన హామీలను పట్టించుకోలేదు.

పాదయాత్ర హామీలు పట్టించుకోవడం లేదు

పాశం రామారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి.

సిఎం జగన్ జిల్లాలో 2018లో నిర్వహించిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదు. మూడు రాజధానుల ప్రతిపాదన వల్ల జిల్లా వాసులకు, రాజధాని రైతులకు తీవ్ర నష్టం జరిగింది. నల్లమడ డ్రెయిన్ వల్ల ముురుగు సమస్య, గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు పనులు, గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాలకు రోడ్లు అభివృద్ధి, గుంటూరులో అభివృద్ధి పనులకు సంబంధించిన జగన్ ఇచ్చిన హామీలు ఆరేళ్లయినా నెరవేరలేదు. డెల్టాలో హైలెవల్ ఛానల్ పనులు పూర్తి చేసి ఉంటే 25 వేల ఎకరాలకు నీరు అందేది. గుంటూరు ఛానల్ పనులు పూర్తి చేసే ఉంటే 50 వేల ఎకరాల్లో సాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉండేది. 50 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం అయ్యేది. గుంటూరులో జ్యూట్ మిల్లు తెరిపిస్తామని జగన్ ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదు. ఐదు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డా పట్టించుకోలేదు. అసంఘటి రంగ కార్మికులకు, స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న రాజకీయ జాతాను ప్రజలు జయప్రదం చేయాలి.

వాతలు పడేలా కొడుతున్నారు..

- కలెక్టర్ వద్దకు కాలినడకన బయలుదేరిన రాజాపేట మోడల్ స్కూల్ విద్యార్థులు
- పాఠశాలలో పరిస్థితులపై విచారణకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పాఠాలు చెపాల్సిన ఉపాధ్యాయులు తమను హింసలు పెడుతున్నారని, భరించలేని విధంగా దెబ్బలు కొట్టడంతోపాటు వారిళ్లల్లో పనులు చేయించుకుంటున్నారని మండలంలోని రాజాపేట ఏపీ మోడల్ గురుకుల పాఠశాల విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బాధలను తట్టుకోలేని వారు తమ దుస్థితిని జిల్లా కలెక్టర్‌కు విన్నవించడానికి సోమవారం ఉదయం పల్నాడు జిల్లా కేంద్రానికి వెళ్తుండగా తెలుసుకున్న పోలీసులు, అధికారులు విద్యార్థులతో మాట్లాడి కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారు. దీనిపై విచారణకు కలెక్టర్ ఆదేశించారు. వివరాల ప్రకారం. .. గురుకుల పాఠశాలకు చెందిన 50 మంది వరకు విద్యార్థులు సోమవారం ఉదయం నడుకుంటూ 25 కిలోమీటర్ల దూరంలోని నరసరావుపేటలకు బయలుదేరారు. ఇది తెలిసిన ఎఐఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు వారి వద్దకు వెళ్లి విషయాన్ని రూరల్ ఎస్ఐ రాజేష్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన హుటాహుటిన బయలుదేరి విద్యార్థులను 11 గంటలకు పాఠశాలకు 10 కిలోమీటర్ల దూరంలోని మద్దిరాల గ్రామం దాటిన తరవాత కలుసుకున్నారు. సమస్య ఏమిటని వారిని

2లో

న్యాయవ్యవస్థ, లాయర్లపై దాడులు

- న్యాయవాదులు అప్రమత్తంగా అంకితభావంతో ఉండాలి
- జస్టిస్ లావు నాగేశ్వరరావు

2 లో

భద్రతపై కొరవడిన భరోసా

- ఆర్‌టిసి బస్సులకు పెరుగుతున్న ప్రమాదాలు
- గుంటూరు వచ్చే ఎసి బస్సుకు విజయవాడలో ప్రమాదం
- ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

విజయవాడ బస్టాండ్‌లో మృతదేహాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్‌టిసి బస్సుల ప్రమాదాలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరుగుతున్నాయి. ఆరేళ్లుగా కొత్తబస్సులు రాకపోవడం, ఉన్నబస్సులను రిపేర్లుచేసి నడపటం వల్ల వాటి సామర్థ్యం తగ్గి వేర్వేరు సాంకేతిక కారణాలతో ప్రమాదాలకు గురవుతున్నాయి. ఆదాయం పెరిగినా అభివృద్ధి లేదని కార్మికులు పెదవి విరుస్తున్నారు. 15 ఏళ్లు పూర్తయిన బస్సులను పక్కన పెడుతున్నామని, ప్రతి బస్సు సామర్థ్యం పరిశీలించిన తరువాతే బయటకు పంపుతున్నామని ఆర్‌టిసి అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి.

విజయవాడ-గుంటూరు నాన్‌స్టాప్ ఎసి సర్వీసు బస్సు సోమవారం విజయవాడలో ఫ్లాట్ ఫారంపైకి దూసుకువెళ్లిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. రహదారులపై కాకుండా బస్టాండ్‌లో ప్రమాదం జరగడంపై అధికారులు ఉలిక్కిపడ్డారు. ఇటీవల సత్తెనపల్లి, పిడుగురాళ్ల, పెదనందిపాడు, దుగ్గిరాల తదితర ప్రాంతాల్లో ఆర్‌టిసి బస్సులు ప్రమాదానికి గురయ్యాయి. సహజంగా చలికాలంలో మంచువల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని అధికారులు చెబుతున్నాయి. కానీ ఇటీవల కాలంలో బస్సుల సామర్థ్యం సరిగా లేకపోవడం,

2లో

గుంటూరు, నరసరావుపేటలో ఎఫ్ఐఆర్ ప్రతులను దహనం చేస్తున్న రైతు, ప్రజా సంఘాల నాయకులు

న్యూస్‌క్లిక్‌పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు - ఎఫ్ఐఆర్ ప్రతుల దహనం

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లాల విలేకర్లు

స్వతంత్ర మీడియా సంస్థ న్యూస్ క్లిక్‌పై కేంద్ర ప్రభుత్వ దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని, సంస్థ విలేకరులపై మోపిన అక్రమ కేసుల్ని ఉపసంహరించుకోవాలని రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. న్యూస్‌క్లిక్ విలేకరులపై పెట్టిన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలను దేశ వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలుచోట్ల సోమవారం దహనం చేశారు. న్యూస్ క్లిక్ యాజమాన్యంపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్ వద్ద కార్యక్రమంలో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన రైతు పోరాటానికి మద్దతుగా నిలిచిందనే అక్కసుతోనే న్యూస్‌క్లిక్ యాజమాన్యంపై ఈ వేధింపులని అన్నారు. ఎఐటియుసి పల్నాడు జిల్లా కార్యదర్శికాసా రాంబాబు మాట్లాడుతూ నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయాలని చూడటం ప్రభుత్వ అవివేమన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి

2లో

వాతలు పడేలా కొడుతున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

అడగడంతో ఒక్కొక్కరుగా విద్యార్థులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. పిఇటి బండ్ల అశోక్‌తోపాటు హెచ్‌ఎం తమను నాలుగు నెలలుగా వేధిస్తున్నారని, నిత్యం ఏదో ఒక వంకతో కొడుతున్నారని, తిడుతున్నారని చెప్పారు. కొంతమందిని దుస్తులు లేకుండా చేసి వాతలు పడేలా కొట్టారని తెలిపారు. తమను వారిళ్లల్లో పనిమనుషుల్లా చూస్తున్నారని, చదువు కూడా సరిగా చెప్పడం లేదని అన్నారు. పురుగుల అన్నం పెడుతున్నారని, దుప్పట్లు కూడా సరిగా లేవని, తాగునీరు రావడం లేదని అనేక సమస్యలను వివరించారు. వీటన్నింటినీ ఎవరికి చెప్పుకోవాలో తెలీక చివరికి కలెక్టర్‌ను కలుద్దామనుకున్నామని, అందుకే నడిచి వెళ్తున్నామని వివరించారు. తహశీల్దార్ జి.సుజాత, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎంఇఒ కె.లక్ష్మీ సైతం విద్యార్థుల వద్దకు వచ్చి మాట్లాడారు. అనంతరం వారిని పాఠశాలకు తీసుకెళ్లి మరిన్ని వివరాలు సేకరించారు. ఈ సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ విద్యార్థులను తన వద్దకు పిలిపించారు. వారితో మాట్లాడిన అనంతరం పాఠశాలలో పరిస్థితులపై విచారణకు అధికారులను ఆదేశించారు.

నేటి నుంచి ప్రజారక్షణ భేరి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, నాయకులు ప్రభాకరరెడ్డి, కె.ఉమామహేశ్వరరావు, రాంభూపాల్, దయా రమాదేవి, శివనాగరాణి, భాస్కరయ్య తదితరులు భాగస్వామ్యం అవుతున్నారు.

ఈ యాత్ర ఈనెల 7వ తేదీన మంగళవారం బాపట్ల జిల్లా అద్దంకి నుంచి పల్నాడు జిల్లా కేంద్రం నర్సరావుపేటకు చేరుకుంటుంది. నర్సరావుపేటలో స్థానిక ప్రజలను కలిసి అనంతరం బహిరంగ సభలో నాయకులు మాట్లాడతారు. సాయంత్రం 6గంటలకు సత్తెనపల్లి చేరుకుంటారు. సత్తెనపల్లిలో బహిరంగ సభ తర్వాత చిలకలూరిపేట వెళ్తారు. 8వ తేదీ ఉదయం చిలకలూరిపేటలో స్థానిక ప్రజలను కలుస్తారు. కళామందిర్ సెంటర్‌లో జరిగే సభ అనంతరం బాపట్ల జిల్లా పర్చూరు, చీరాల, బాపట్ల, వెల్లటూరులో జాతా పర్యటిస్తుంది. 9వ తేదీ గురువారం ఉదయం జాతా గుంటూరు జిల్లా తెనాలి చేరుకుంటుంది. తెనాలిలో ఉదయం 9 గంటలకు అన్నాబత్తుని పురవేదిక వద్ద సభ అనంతరం 11 గంటలకు గుంటూరు, 3 గంటలకు పెదకాకాని, సాయంత్రం 4 గంటలకు మంగళగిరి మండలం కాజ, సాయంత్రం 5 గంటలకు మంగళగరి, ఆరు గంటలకు తాడేపల్లిలో బహిరంగ సభతో జాతా ముగుస్తుంది.

భద్రతపై కొరవడిన భరోసా

(మొదటి పేజీ తరువాయి)

డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు అంగీకరిస్తున్నారు. గ్యారేజీల నిర్వహణ కూడా సరిగాలేదు. కొత్త నియామకాలు లేవు. ఆకస్మికంగా బయట నుంచి డ్రైవర్లను తీసుకువచ్చి అప్పటికప్పుడు తాతాల్కిక ప్రాతిపదికన నియమిస్తున్నారు.

ఆరేళ్లక్రితం ఉమ్మడి జిల్లాలో దాదాపు 1090 బస్సులు ఉండేవి. ఇప్పుడు మొత్తం 780 బస్సులు మాత్రమే ఉన్నాయి. మరో 360 అద్దె బస్సులు నడుపుతున్నారు. గతంలో కన్నా సర్వీసులు తగ్గాయి. ప్రతి అరగంటకు ఉన్న సర్వీసును గంటకు, కొన్ని గ్రామాలకు రోజుకు ఒకటి రెండు సార్లు మాత్రమే బస్సులు నడుపుతున్నారు. బస్సులు రాని గ్రామాల సంఖ్య జిల్లాలో సగానికి పైగా ఉంది. శివారు గ్రామాలకు బస్సు సర్వీసులను నిలిపేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత అభివృద్ధి శూన్యం అని చెబుతున్నారు. డ్రైవర్లకు అనారోగ్య సమస్యలు ఉన్నా సిబ్బంది కొరత వల్ల వారినే డబల్ డ్యూటీలు కూడా చేయిస్తున్నారనే విమర్శలున్నాయి. వారానికి ఆరు రోజులు పనిచేస్తే రోజుకు 8 గంటలు డ్యూటీ ఇస్తారు. అంతకంటే ఎక్కువ సమయం కూడా కేటాయిస్తున్నారు. కండక్టర్ల నియామకం నిలిచిపోయింది. దీంతో ఔట్ సోర్సింగ్‌లో నియామకాలు చేపట్టి అతి తక్కువ జీతాలతో వీరిని నాన్‌స్టాప్ బస్సులకు వినియోగిస్తున్నారు. బస్సులో లోపాలున్నా నామమాత్రపు తనిఖీలతో బయటకు పంపుతున్నారని విమర్శలు లేకపోలేదు. విశ్రాంతి కూడా తగ్గిపోతోంది. 15 గ్యారేజిలలో పరికరాల కొనుగోలుకు తగిన నిధులు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి.

న్యాయవ్యవస్థ, లాయర్లపై దాడులు

- న్యాయవాదులు అప్రమత్తంగా అంకితభావంతో ఉండాలి
- సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి స్టిస్ లావు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

మాట్లాడుతున్న జస్టిస్ లావు నాగేశ్వరరావు

న్యాయవాదులు వృత్తిపట్ల అంకిత భావంతో ఉండాలని సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది నాగండ్ల చలపతిరావు చిత్రపట ఆవిష్కరణ సభ గుంటూరు బార్ అసోసియేషన్ భవనంలో సోమవారం నిర్వహించారు. సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.కె.సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు వృత్తిపట్ల అంకిత భావంతో పని చేయాలని, జూనియర్ న్యాయవాదులు నిరంతరం మెలకువలు తెలుసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో న్యాయమూర్తులు, న్యాయవాదులపై, న్యాయవ్యవస్థపై దాడులు జరిగాయని, వీటిపట్ల న్యాయవాదులు అప్రమత్తంగా ఉండి వ్యవస్థను కాపాడుకోవాలని చెప్పారు. తన సీనియర్ న్యాయవాది చిత్రపటాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు రావటం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్‌పోలియో జడ్జి జస్టిస్ జి.నరేందర్ మాట్లాడుతూ న్యాయవాదులు సమాజాన్ని సరైన మార్గంలో నడిపించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యామ్‌ప్రసాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారధి, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు గంటా రామారావు, న్యాయవాదులు, చలపతిరావు జూనియర్ న్యాయవాదులు స్వాతి, వసంతకుమార్, కుటుంబ సభ్యులు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తొలుత గుంటూరు వచ్చిన జస్టిస్ లావు నాగేశ్వరరావుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి.పార్థసారధి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి స్వాగతం పలికారు.

అవుట్‌సోర్సింగ్ కార్మికులకు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడ ఆర్టీసి బస్‌స్టేషన్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన ఔట్‌సోర్సింగ్ కార్మికుడు ఎడ్లపల్లి వీరయ్య కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని సిఐటియు నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం గుంటూరు ఆర్టీసి డిపో మేనేజర్, ఏటిఎం అధికారులకు సిఐటియు నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్టీసి యాజమాన్యం ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు హడావుడి చేయటం తప్ప, మిగిలిన రోజుల్లో అవుట్‌సోర్సింగ్ కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవట్లేదని విమర్శించారు. వీరయ్య కుటుంబానికి పరిహారం అందించాలని, ప్రమాదంలో కాలు విరిగిన మరొక ఔట్‌సోర్సింగ్ కార్మికుడు సురేష్‌కు మెరుగైన వైద్యంతోపాటు, పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా చైర్మన్ బి.లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రామకృష్ణ, ఆర్.ఎస్.రావు, శ్రీనివాసరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

2న రజక వృత్తిదార్ల రాష్ట్ర గర్జన సభ

ప్రజాశక్తి-గుంటూరు

రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, తదితర డిమాండ్లపై డిసెంబరు 2న తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్న 'రజకుల రాష్ట్రగర్జన సభ'ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలైనా రజకులపై అగ్రవర్ణ పెత్తదారులు దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రజకుల వృత్తి చెరువులు కుంటలు కమ్యూనిటీ హాలు స్థలాలు రజకులకే కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన రజకులకు వృద్ధాప్యం పెన్షన్ ఇవ్వాలని కోరారు. సమావేశానికి బల్లగిరి శివరామయ్య అధ్యక్షత వహించారు. తాడేపల్లి గూడెంలో జరిగే సభలో రజక ఉద్యోగులు, కార్మికులు, వృత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమవేశంలో సహాయ కార్యదర్శి బి.సుబ్బారావు, యం.వెంకట నరసయ్య, పి.శ్రీనివాస్, ఎం.సుబ్బారావు, పి.సాంబశివరావు, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌క్లిక్‌పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గోపాలరావు మాట్లాడుతూ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా రాష్ట్ర రాజధానుల్లో జరిగే ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాలో రైతాంగం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గుంటూరు విజయకుమార్, డి.శివకుమారి, షేక్ సిలార్, వి.వెంకట్, రంగయ్య పాల్గొన్నారు. గుంటూరులోని శంకర్‌విలాస్ సెంటర్‌లో కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వి.రాధాకష్ణమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి. ముత్యాలరావు, రైతు కూలీ సంఘం నాయకులు గనిరాజు, రైతు, కార్మిక సంఘాల నాయకులు పచ్చల శివాజీ, ఎం.హనుమంతరావు, కొల్లి రంగారెడ్డి, కె.శ్రీనివాసరావు, ఈమని అప్పారావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే మీడియా సంస్థల గొంతు నొక్కటానికి, కక్షసాధింపు చర్యలకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని చేస్తున్న ఉద్యమం వెయ్యిరోజులైన సందర్భంగా తెలుగు ప్రజలంతా స్టీల్ ప్లాంట్ కార్మికులకు సంఘీబావం తెలపాలని కోరారు. ఢిల్లీలో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు నిర్వహించిన పోరాటాన్ని బలపరిచి, ఎప్పటికప్పుడు వార్తలు ప్రచురించిన న్యూస్ క్లిక్ యజమాన్యంపై కేంద్రం కక్షసాధింపుగానే కేసులు మోపిందని విమర్శించారు. రైతులు, కార్మికులు, ఇతర సామాన్య ప్రజలపై కేంద్రం చేస్తున్న దాడిని ప్రజలు ఐక్యంగా ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. కె.నళినీకాంత్, ఎ.అరుణ్ కుమార్, కె.విటల్‌రెడ్డి, నాసర్‌వలి, కె.కిరణ్, జె.చైతన్య, నికల్సన్, షేక్ ఖాసిం పాల్గొన్నారు. మేడికొండూరు సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు బి.రామకృష్ణ, ఎం.సీతాపతి ,ఎస్‌కె.ఇమామ్ షరీఫ్, మౌలాలి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముప్పాళ్ల మండలం మాదలలో నిరసన తెలపగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, ఐ.వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పి.సైదాఖాన్, కె.సాంబశివరావు, షేక్ సైదా, కె.కోటి వీరయ్య పాల్గొన్నారు. పిడుగురాళ్లలోని మార్కెట్ యార్డు సెంటర్ వద్ద ప్రతులను దహనం చేశారు. నాయకులు టి.శ్రీనివాసరావు, వెంకటకృష్ణ, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.నరసింహారావు, కె.లక్ష్మణమూర్తి, కె.డేవిడ్, రాజా, శేషారావు పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణం ఉండవల్లి సెంటర్, మండలంలోని కుంచనపల్లిలో నిరసన తెలపగా రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు మాట్లాడారు. ఎం.శ్రీనివాసరెడ్డి, కె.జగదీశ్వరరెడ్డి, బి.వెంకటేశ్వరరావు, బూరుగ వెంకటేశ్వర్లు, బి.బక్కిరెడ్డి, పి.కృష్ణ, కె.కరుణాకరరావు, ఎ.శౌరిబర్తులం, గోపిరెడ్డి, దశరథరామిరెడ్డి, వెంకటయ్య, డి.వెంకటరెడ్డి, కె.వెంకటేశ్వరరావు, ఎ.రంగారావు, అమ్మిశెట్టి రామారావు, బి.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. అమరావతిలో నిరసన తెలపగా ప్రజా సంఘాల కన్వీనర్ సూరిబాబు మాట్లాడారు.సయ్యద్ మొహుద్దీన్ వలి, బాబు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో

అమరావతిలో

మేడికొండూరులో

పిడుగురాళ్లలో

రైల్లో నుంచి జారిపడి మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వేగంగా వెళుతున్న రైల్లో నుంచి జారిపడి వ్యక్తి మతి చెందాడు. ఈ సంఘట సత్తెనపల్లి గుడిపూడి మధ్య ఆదివారం రాత్రి జరిగింది. సింకిద్రాబాద్ నుండి హౌరా వెళుతున్న పలక్ నామ ఎక్స్ ప్రెస్ నుండి ప్రమాదవ శాత్తు జారిపడి వ్యక్తి మతి చెందాడు. ఈ ప్రమాదంలో ఒడిస్సా కు చెందిన దాలి భారీ(45) మతి చెందాడు. రైల్వే గ్యాంగ్ మెన్ ఫిర్యాదు మేరకు నడికూడి రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 28,283
మిర్చి ఎగుమతి	: 24,409
మిర్చి నిల్వ	: 12,537

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 23,000
నెం.5	16,000 - 18,000
273	23,000 - 23,000
341	9,000 - 21,000
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,300
బడిగి	9,700 - 23,000
దేవనూరు డీలక్స్	13,000 - 21,000
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	9,000 - 23,800
273	18,600 - 18,600
341	15,500 - 22,000
4884	18,000 - 19,000
తేజ	11,700 - 24,400
బడిగి	10,000 - 20,000
దేవనూరు డీలక్స్	16,000 - 20,500
తాలుకాయలు	8,000 -13,000

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

తెనాలి రామలింగేశ్వర నగర్ కు చెందిన ప్రభు కుమార్ (29) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రభు కుమార్ ద్విచక్ర వాహనంపై యడ్ల పాడు వద్ద జాతీయ రహదారిపై గుం టూరు వైపు వెళ్తుం డగా వాహనం అదుపు తప్పింది. దీంతో, వంతెన పైనుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - కారంపూడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో గత నెల లో మంగళగిరి మండలం నిడమర్రు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అండర్ 14 బాల, బాలికల ఖోఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లు ఎంపిక జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి మండలం లోని ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న షేక్ మహీ మున్నిషా ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లలితా గారు తెలిపారు. మహీ మున్నిషా ఈ నెల 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు చిత్తూరు జిల్లా లోని బంగారుపాలెం లో జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో మున్నీషా పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రత్తయ్య తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో బాలికను సర్పంచ్ లాజర్, విద్యాకమిటి చైర్మన్ అన్నపూర్ణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఆషా, దుర్గా దేవి, నిర్మల, రమాదేవి, రఫి, అంజిరెడ్డి, బాలరామ్, హను మంతరావు, కిరణ్ కుమారి, సీతా మహాలక్ష్మి, సునీతా, వెంకాయమ్మ, సంధ్యా అభినందించారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు
బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 624.20 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

BEFORE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT NARASARAOPET,
O.S No. 158/2022. E.P 30/2023.

Between:-
Ganta Venkaiah ... Decree Holder.
V/S
Yeruva Ramanjaneya Reddy
S/o Pichaireddy, gold business,
H.NO. 6-1-280/12, Block No.6-1, Sivudu Bomma Centre, Narasaraopet town, Palnadu district.

Please take notice that the D.H.R filed the E.P for recovery of the decree amount of Rs.10,65,421/- with interest and costs/and also for the sale E.P schedule property and the Honourable Court Ordered to issue SALE NOTICE to you but you have evaded to receive the notice and the honourable Court ordered Substitute service to you by way of paper Publication on Dt.23-11-2023. You or your advocate appeared before above court on that Dt At 10.30 A.M, failing which exparty Ordered will be passed against you on that date.

(BY ORDER OF THE COURT)

HG.DATE 23-11-2023.

K. Bhagyalakshmi,
Advocate per decree holder,
Ramireddy Pet, Narasaraopet.

2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, గుంటూరు
O.S.No.27/2023

మధ్య:
చెన్నుపల్లి భరత్ కుమార్ ...వాది
మరియు
హరి వెంకట కిరణ్ కుమార్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

1వ ప్రతివాదికి సమన్లు:
కనికరం హరి వెంకట కిరణ్ కుమార్ s/o. కనికరం వెంకటేశ్వర్ రావు, హెచ్.నెం. 14-80-6, బ్లాక్ 6, F-3, రాజీవ్ గృహ కల్ప అపార్ట్‌మెంట్స్, మోరిస్‌పేట్, తెనాలి-522202.

యిందలి వాది బాకీ వసూలు నిమిత్తం పై నెంబరు దావా వేసి మీకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేయించిననూ నోటీసులు తీసుకోకుండా మభ్య పెడుతున్నందున ఈ పత్రికా ముఖంగా మీకు నోటీసు జారీ చేసియున్నారు. ది.15-11-2023 ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలసినది. లేని యెడల మీ పరోక్షంలో తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 15-11-2023
గుంటూరు
తేదీ:07-11-2023

శ్రీమతి. గాయత్రి, **M.Arch, L.L.M**
శ్రీ. మీనా కుమార్ రావిపూడి,**B.Com, L.L.B**
వాది తరపు న్యాయవాదులు

BEFORE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT NARASARAOPET,
O.S No. 160/2022. E.P 31/2023.

Between:-
Ganta Srinivasarao ...Decree Holder.
V/S
Yeruva Ramanjaneya Reddy
S/o Pichaireddy, gold business,
H.NO. 6-1-280/12, Block No.6-1, Sivudu Bomma Centre, Narasaraopet town, Palnadu district.

Please take notice that the D.H.R filed the E.P for recovery of the decree amount of Rs.15,88,810/- with interest and costs/and also for the sale E.P schedule property and the Honourable Court Ordered to issue SALE NOTICE to you but you have evaded to receive the notice and the honourable Court ordered Substitute service to you by way of paper Publication on Dt.23-11-2023. You or your advocate appeared before above court on that Dt At 10.30 A.M, failing which exparty Ordered will be passed against you on that date.

(BY ORDER OF THE COURT)

HG.DATE 23-11-2023.

K. Bhagyalakshmi,
Advocate per decree holder,
Ramireddy Pet, Narasaraopet.

GENERAL NOTICE

In the Court of the Prl. Senior Civil Judge: Guntur
SOP No: 87 / 2023

Between :
1)Makineni Sri Lekha, W/o. M. Naresh, 2)Makineni Deekshithi Kumar, S/o. Late Naresh, 3) Makineni Sri Lakshmi, D/o. Late Naresh, 2 & 3 are being minors Rep. by their mother 1st Petitioner. All are R/o. Chavallamudi(V), Vatticherukuru(Md), Guntur Dist. ...Petitioners
and
1)The Divisional Manager, LIC of India, Divisional Office, Machilipatnam.
2) The Branch Manager, LIC of India, Vinukonda Branch, Palnadu Dist. ...Respondents

పైనెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు 1వ వారికి భర్త 2, 3 వారలకు తండ్రిగారైన లేటు నరేష్ గారు జీవించియున్న కాలంలో 2వ రెస్పాండెంట్ వద్ద ది.28-12-2019న పాలసీ నెం. 678722244గా నమోదు చేసుకొనియున్నారు. సదరు పాలసీ నమోదుకాలమందు 1వ పిటీషనర్‌ను నామినీగా చూపించి యున్నారు. కావున సదరు రెస్పాండెంట్స్ కంపెనీల వద్ద నుండి పాలసీ మొత్తం తీసుకొనుటకు పిటీషనర్‌లను వారసులుగా గుర్తించమని కోరుచూ పై కోర్టువారి నందు వారసత్వ సర్టిఫికేట్ కొరకు పిటీషన్ దాఖలు చేసుకొనగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొన వలసి నదిగా శ్రీకోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.29-11-2023**నకు వాయిదా వేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10-30 ని॥**లకు అభ్యంతరములు ఉన్నవారు పై కోర్టువారి ఎదుట హాజరై వారికిగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

లక్కి సుబ్బయ్య, పిటీషనర్ల తరపు అడ్వకేట్,
చాకలిగుంట, గుంటూరు. సెల్: 9347685592

దస్తావేజులు పోయినవి

పొన్నూరు మండలం ఆలూరు గ్రామానికి చెందిన వేంపాటి కోటేశ్వరరావు S/o వేంపాటి వీరస్వామి అనే నా తాలూకు 2.90 ఎకరాల పొలానికి చెందిన దస్తావేజులు పోయినవి. 918/94 నెంబరు గల దస్తావేజులు అక్టోబర్ 22వ తేదీన ఆలూరు నుండి తాళ్లపాలెం మీదుగా కట్టెంపూడి గ్రామానికి ఫోటో స్టాట్ నిమిత్తం వెళుతుండగా బైక్ నుంచి జారి పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికితే ఈనెంబర్‌కు సంప్రదించగలరు. **సెల్:9000421931.**

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.118/2022 ఇన్ ఓ.యస్.నెం.568/2017

బిట్వీన్:
1.గుంజి రాఘవమ్మ మరియు ఇతరులు ...పిటీషనర్/ప్లెయింటిఫ్స్
మరియు
1.గుంజి వెంకాయమ్మ (డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

ఆర్.9:- గుంజి కోటేశ్వరరావు కుమారుడు గురుమూర్తి, వెంగళాయపాలెం, గుంటూరు, గుంటూరు జిల్లా.

సదరు పై నెంబరు దావాలో ఇందలి ప్రతివాదుల మీద పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఈ పిటీషన్ వ్యవహారం తెలిసికూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియపరచటమైనది. ది.17-11-2023వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా తేదిన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

గమనిక:శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదా:17-11-2023

ఇట్లు
శ్రీగిరిరాజు నాగేశ్వరరావు(SGSPNR)
పిటీషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్:9441081262.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.60/2021

బిట్వీన్:
1.గుండా లీలావతి మరియు ఇతరులు ...ప్లెయింటిఫ్స్
మరియు
1.యెరువ సీతారాములు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

డి5:- గుండా అన్నపూర్ణమ్మ, భర్త శివారెడ్డి, డోర్.నెం.9-1-78/2-1, రఘురామ్ నగర్, సత్తెనపల్లి పోస్ట్ అండ్ మండలం, గుంటూరు జిల్లా.

సదరు పై నెంబరు దావాలో ఇందలి ప్రతివాదుల మీద దావా దాఖలు చేయగా శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఈ దావా వ్యవహారం తెలిసికూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియపరచటమైనది. ది.16-11-2023వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా తేదిన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

గమనిక:శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదా:16-11-2023

ఇట్లు
శ్రీగిరిరాజు నాగేశ్వరరావు(SGSPNR)
ప్లెయిటింఫ్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్:9441081262.

BEFORE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT NARASARAOPET,
O.S No. 159/2022. E.P 32/2023.

Between:-
Ganta Ramadevi ...Decree Holder.
V/S
Yeruva Ramanjaneya Reddy
S/o Pichaireddy, gold business,
H.NO. 6-1-280/12, Block No.6-1, Sivudu Bomma Centre, Narasaraopet town, Palnadu district.

Please take notice that the D.H.R filed the E.P for recovery of the decree amount of Rs.1,53,497/- with interest and costs/and also for the sale E.P schedule property and the Honourable Court Ordered to issue SALE NOTICE to you but you have evaded to receive the notice and the honourable Court ordered Substitute service to you by way of paper Publication on Dt.23-11-2023. You or your advocate appeared before above court on that Dt At 10.30 A.M, failing which exparty Ordered will be passed against you on that date.

(BY ORDER OF THE COURT)

HG.DATE 23-11-2023.

K. Bhagyalakshmi,
Advocate per decree holder,
Ramireddy Pet, Narasaraopet.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
E.P:13/2019 in OS 208/2018

Between:
రంగా సుధాకర్ ...D.H.R
V/s
తెడ్ల రవీంద్రనాథ్ ...J.D.R
To,
J.D.R:- తెడ్ల రవీంద్రనాథ్ S/o చంద్రశేఖర రావు, R/o 1/vs దివ్య శ్రీ రెసిడెన్సీ, F.No.403,4th Floor, N.R రింగ్ రోడ్, రైలుగేట్ వద్ద, గుంటూరు

సదరు పై నెంబరు E.P ఇందలి జె.డి.ఆర్ మీద దాఖలు చేసిఉన్నారు. సదరు E.P లో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఈ E.P దావా వ్యవహారం తెలిసికూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయచున్నందున సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియపరచడం అయినది. ది.15-11-2023వ తేదికి వాయిదా అయి ఉన్నది. కనుక సదరు వాయిదా తేదిన ఉ॥ 10-30 గం॥లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:15-11-2023

ఇట్లు
శ్రీగిరిరాజు నాగేశ్వరరావు,
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది,
నరసరావుపేట
సెల్:9441081262.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
EA 28/2023, E.P:13/2019 in OS 208/2018

Between:
రంగా సుధాకర్ ...Petitioner/D.H.R
V/s
తెడ్ల రవీంద్రనాథ్ ...Respondant/J.D.R
To,
J.D.R:- తెడ్ల రవీంద్రనాథ్ S/o చంద్రశేఖర రావు, R/o 1/vs దివ్య శ్రీ రెసిడెన్సీ, F.No.403,4th Floor, N.R రింగ్ రోడ్, రైలుగేట్ వద్ద, గుంటూరు

సదరు పై నెంబరు E.P ఇందలి జె.డి.ఆర్ మీద దాఖలు చేసిఉన్నారు. సదరు E.P లో E.A 28/2023 పిటీషన్ దాఖలు చేసిఉన్నారు. సదరు E.A పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఈ దావా వ్యవహారం తెలిసికూడా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియ పరచడం అయినది. ది.15-11-2023వ తేదికి వాయిదా అయి ఉన్నది. కనుక సదరు వాయిదా తేదిన ఉ॥ 10-30 గం॥లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:15-11-2023

ఇట్లు
శ్రీగిరిరాజు నాగేశ్వరరావు,
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది,
నరసరావుపేట
సెల్:9441081262.

CHEBROLU HANUMAIAH INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES (CHIPS)
(Sponsored by Nagarjuna Education Society) *(Approved by AICTE & PCI :: Affiliated to Acharya Nagarjuna University)*
Accredited by NAAC
Beside: R.V.R. & J.C. College of Engineering, Chowdavaram, GUNTUR-522 019 Ph: 7382008494,

M.PHARMACY CATEGORY "B" & SPOT ADMISSION NOTIFICATION

Applications are invited from the candidates who have passed B.Pharmacy from a PCI recognized institution and willing to Join M.Pharmacy In Pharmaceutics/ Pharmaceutical Analysis under category – B admissions or under Spot Admissions for the seats that are not filled in APPGECET-2023 counseling at this Institution. Interested eligible candidates can apply for the above category seats in person at the college office on or before 08/11/2023 upto 5:00 P.M with all original Certificates and one set of Xerox copies. GPAT/PGECET – 2023 Qualified candidates, who have not taken admission in earlier counseling are only eligible for Spot Admissions.

S.No.	Courses Offered	PGECET CODE	Actual Intake
1	M.Pharmacy (Pharmaceutics)	CIPS1	15
2	M.Pharmacy (Pharmaceutical Analysis)	CIPS1	15

Dr.R. SRINIVAS PRESIDENT
Sri R. GOPALAKRISHNA TREASURER
Dr.C.N.SRINIVAS SECRETARY & CORRESPONDENT

చిలకలూరిపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజారక్షణభేరి జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో రక్షణభేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర ఈ నెల 8వ తేదీన చిలకలూరిపేట రానున్న నేపథ్యంలో పట్టణములోని అన్ని వార్డుల్లో సోమవారం ప్రచారం నిర్వహించి, కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సభను విజయవంతం చేయడానికి జరిగే ప్రచార యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, 8వ తేదీ ఉద యం తొమ్మిది గంటలకు కళామందిర్ సెంటర్ వద్ద బహి రంగ సభ జరుగుతుందని,ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి. కృష్ణయ్య, పల్నాడు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.విజయకుమార్,పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. రాధాకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. ఇదే సందర్భంగా ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.విల్సన్ పి. శ్రీని వాసరావు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో 148 ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమగ్ర శిక్ష అభియాన్ కార్యక్రమం కింద ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, ఉపాధ్యాయులకు 148 ట్యాబ్‌లను జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ ఏర్పాటు చేసిన సమగ్ర శిక్ష అభియాన్ కింద విద్యార్థులను, ఉపాధ్యా యులను కలిపి కలెక్టరేట్ లోని స్పం దన హాలుకు తీసుకువచ్చారు. ఉపాధ్యాయులకు 54, పిల్లలకు 94 ట్యాబ్ లను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల చదువుకు ఇది ఎంతగానో ఉపయోగపడతాయని, ఉపాధ్యాయులకు విద్యను పరిపుష్టిగా అందించేందుకు ఈ ట్యాబ్ లు ఉపయోగపడ తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

హిందీ పండిట్ రాధారమణికి 'గురు స్పందన'

ప్రజాశక్తి- దాచేపల్లి

దాచేపల్లి మండలం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇరికేపల్లిలో హిందీ పండిట్ గా పని చేస్తున్న పి.రాధా రమణి గురు స్పందన అవార్డు అందుకున్నారు. స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌం డేషన్ అధి నేత డాక్టర్ శ్యాముల్ రెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందు కున్నారు. అదే విధంగా విద్యా, సామాజిక, సేవా రం గాల్లో వినూత్న పద్ధతిలో కృషి చేస్తున్నందుకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాంసుందర్ కు, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, సెఫ్ ఫౌండేషన్ అధినేత చేతుల మీదగా ఈ అవార్డులు అందుకున్నారు.

రేపటి విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నవంబర్ 8 న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థలు బంద్ పోస్టర్‌ను సోమ వారం యువజన విద్యార్థి సంఘాల నాయ కులు దాచేపల్లిలోని యూనియన్ బ్యాంక్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు చూస్తూ కూర్చోవటం బాధాకరమన్నారు. కేంద్రం చర్యలను ఆయా పార్టీలు అడ్డుకోక పోగా అధికార బిజెపికి వంత పాడుతున్నా యని విమర్శించారు. విభజన హామీల ప్రకారం ప్రభుత్వ రంగంలో నిర్మించాల్సిన కడప ఉక్కు పరిశ్రమను ప్రైవేటు రంగంలో నిర్మించటం రాష్టానికి పాలకులు చేస్తున్న ద్రోహం అన్నారు. నవంబర్ 8 న జరుగు రాష్ట్ర వ్యాప్త బంద్ లో విద్యా సంస్థలు ,ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బంద్ అనం తరం కూడా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తమ తీరు మార్చుకోని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందో ళనలు ఉదతం చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నరేంద్ర దాచేపల్లి పట్టణ అధ్య క్షుడు విక్రమ్ పాల్గొ న్నారు. బంద్ పోస్టర్లను పిడుగురాళ్ల లోని కేఎన్ఆర్ విద్యా సంస్థల ముందు ఎస్ఎ ఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్ ఆవిష్కరించారు. మండల నాయకులు హేమంత్, బెనర్జీ పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో మాట్లాడుతున్న కోట సాయికుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నవంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు స్వచ్చందంగా బందులో పాల్గొని జయప్రదం చేయాలని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలని, కడప ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగం లో నిర్మించాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోటా సాయికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక పుతుంబాక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వ హించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోటా సాయి కుమార్ పాల్గొని మాట్లాడారు. సమా వేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజ కమార్, సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ పాల్గొన్నారు.

దాచేపల్లిలో.. బంద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విడుదల ఎస్ఎఫ్ఐ నాయకులు

మాచర్లలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మండల శాఖ సమావేశం మం డల కార్యదర్శి రాఘవ అధ్యక్షతన జరి గింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజ రైన పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కును నేడు కార్పో రేట్ వ్యక్తులకు అప్పనంగా అప్ప జెప్పెం దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. సమా వేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.జ్యోతిష్ కుమార్, వినుకొండ పట్టణ కార్యదర్శి చైతన్యకుమార్, నరేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలు, ఉద్యోగం పేరుతో మోసాలే అధికం

'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆర్థిక లావాదేవీలు ఉద్యోగం పేరిట మోసాలపై ఫిర్యాదులు అధిక సంఖ్యలో వస్తున్నాయని ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీక రించారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదులను పరిష్కరించ డానికి కృషి చేయాలని స్పందన కార్య క్రమానికి వచ్చే ప్రజలకు పట్టణంలోని సాయినగర్‌కు చెందిన కొడవటి సాంబ శివరావు అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. కార్య క్రమంలో అదనపు ఎస్పి(అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పి డి రామ చంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కె.వి మహేష్, పల్లపు రాజు, బి. ఆదినారాయణ, యు. రవిచంద్ర, పాల్గొన్నారు.

అప్పు తిరిగి ఇవ్వకపోగా అసభ్య ప్రవర్తన

రెంటచింతల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మహిళ తన భర్త స్నేహితునికి రూ.20 లక్షలు అప్పు ఇవ్వగా, అతను తిరిగి చెల్లిం చడం లేదని కోర్టులో పిటిషన్ వేశారు. రాత్రి సమయంలో తన ఇంటికి వచ్చిన అతను అసభ్యంగా ప్రవర్తించాడని, అత నిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, నగదు తిరిగి ఇప్పించాలని బాధిత మహిళ ఫిర్యాదు చేశారు.

ఉద్యోగమిప్పిస్తానని మోసం

చిలకలూరిపేట మండలం మాను కొండవారిపాలెం గ్రామానికి చెందిన సాయి కృష్ణారెడ్డి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ ఉండగా నరస రావ ుపేటకు చెందిన షేక్ జునైద్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ 3.50 లక్షలు తీసుకొని మోసం చేశాడు. ఉద్యోగం ఇప్పించక ోపోగా, తిరిగి డబ్బులివ్వడం లేదని తనకు న్యాయం చేయాలని కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు.

పాతకక్షలతో చంపాలని చూస్తున్నారు

గురజాల మండలంలోని ఒక గ్రామా నికి చెందిన మహిళను పాత కక్షలు మనసులో పెట్టుకొని చంపాలనే ఉద్దే శంతో రాత్రి సమయంలో నిద్రిస్తున్న తన చేతికి విషం రాశారని ఓ మహిళ ఫిర్యాదు చేసింది. వైద్య పరీక్షలఅనంతరం ఇది ప్రమాదకరమైన విషమని తేలిందని, తనను చంపేందుకు ప్రయత్నం చేశారని, వారిపై చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షించాలని ఆ ఫిర్యాదులో కోరింది.

కన్సల్టెన్సీకి చెల్లించిన డబ్బులు తిరిగివ్వడం లేదు

ఉన్నత చదువులు చదివేందుకు ఐర్లాండ్ వెళ్లేందుకు హైదరాబాద్ గచ్చి బౌలిలోని గో ఓవర్సీ కన్సల్టెన్సీకి చెందిన రాజేష్, మధు కు రూ 12 లక్షలు చెల్లిం చానని, వీసా తిరస్కరణకు గురవడం వల్ల కన్సల్టెన్సీకి కట్టిన నగదును తిరిగి ఇవ్వాలని కోరగా ఇవ్వడం లేదని నరసరావుపేట పట్టణానికి చెందిన యువకుడు శీలం వెంకటేశ్వర రెడ్డి ఫిర్యాదు చేశాడు. తనకు న్యాయం చేయా లని కోరాడు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

నకిలీ వర్క్ వీసాతో మోసం

మలేషియా వెళ్లి జాబ్ చేసుకుందా మని తిరుపతిలోని నలంద ఓవర్సీస్ కన్సల్టెన్సీని సంప్రదించగా రూ 18 లక్షలు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేశారని నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డకు చెందిన బద్దుల రాఘవ ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని ఎస్పీని వేడుకున్నారు.

కలెక్టర్ 'స్పందన'లో 112 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్జీదారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్క రించే విధంగా జిల్లా అధికారులు పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. సోమ వారం కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ లు స్వీకరించారు. 112 మంది అర్జీదారులు తమ అర్జీలను సమర్పిం చారు. అర్జీలను ఇచ్చేందుకు వచ్చిన అర్జీదారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులకు జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు.

15న ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

విజయవాడలో ఈ నెల 15న సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోమవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిమ్మగడ్డ రామ్మోహనరావు నగర్‌లో చిట్టేల సీతారామాంజనేయులు అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసరాల ధరలను విపరీతంగా పెరిగాయని, ప్రజల ఆదాయాలు మాత్రం పెరగలేదని అన్నారు. పేదల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని చెప్పారు. మణిపూర్ దారుణాలపై కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన అంటకాగుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచారని వీటన్నింటికీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఎం.పకీరయ్య, యు.దుర్గారావు, జి.అజయ్ కుమార్, సిహెచ్.జనార్ధనరావు, సిహెచ్.సీతారామాంజనేయులు, బి.రాంబాబు, సిహెచ్.గిరిధరరావు, డి.పద్మనాభశర్మ, వి.రామారావు, ఎ.బాబ్జి, వి.సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు. కురగల్లులో పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. నాయకులు ఎం.భాగ్యరాజు మాట్లాడారు. డి.గణేష్, కె.నానయ్య, కె.సంజీవరావు పాల్గొన్నారు. చిన్నకాకానిలో కరపత్రాలను ఆవిష్కరించారు. వి.పూర్ణయ్య మాట్లాడారు. మంగళగిరి పట్టణంలోని గోపాలకృష్ణ సెంటర్లో ప్రచారం నిర్వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడారు. సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, పట్టణ నాయకులు టి.శ్రీరాములు, జి.వెంకయ్య, జె.వెంకటేష్, వి.దుర్గారావు పాల్గొన్నారు. మండల కేంద్రమైన మేడికొమడూరులో కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం చేయడంతోపాటు పడమర బజారులో సమావేశం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ మాట్లాడారు. కరిముల్లా, టి.బాజీ, సుభాని పాల్గొన్నారు. తెనాలి పట్టణంలోని బీసీ కాలనీలో ప్రచారం నిర్వహించగా డివిజన్ కార్యదర్శి కె.బాబుప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు పలు సమస్యలను నాయకుల దృష్టికి తెచ్చారు. ఆరు నెలలుగా రేషన్ సకాలంలో అందటం లేదని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భవన్నారాయణ, నాయకులు హుస్సేన్‌వలి, ఎం.సాంబశివరావు పాల్గొన్నారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి జె.బాలరాజు మాట్లాడారు. ఎం.శ్రీనివాసరావు, ఎస్.కె కాసింవలి, సిహెచ్ శ్రీను, ఎం.శ్రీను, రాజు పాల్గొన్నారు.

తెనాలి

మేడికొండూరు

చినకాకాని

ఆత్మకూరు

మంగళగిరి

రేవేంద్రపాడు

ప్రత్యామ్నాయం చూపకుండానే పేదల ఇళ్ల తొలగింపు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రత్యామ్నాయం చూపించకుండా పేదల ఇల్లు తొలగించడం అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి అన్నారు. రోడ్డు విస్తరణ పేరుతో ప్రాతూరులో ప్రధాన రహదారి వెంటున్న ఆరు ఇళ్లను తొలగించేందుకు ఎంటిఎంసి అధికారులు సోమవారం పూనుకున్నారు. ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లను కట్ చేశారు. ఇది తెలిసిన వెంకటరెడ్డి, అక్కడికి చేరుకున్నారు. 30 ఏళ్లుగా తాము ఇక్కడే ఉంటున్నామని, ఉన్నట్టుండి ఇళ్లు ఖాళీ చేయాలంటే ఎక్కడికి వెళ్లాలని, అద్దెలు కూడా చెల్లించే స్థితిలో లేమని పేదలు వాపోయారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి డి.రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంటి స్థలం కోసం గ్రామ సచివాలయంలో అర్జీ పెట్టుకోవాలని సూచించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇల్లు కోల్పోతున్న పేదలకు ప్రత్యామ్నాయం చూపించి, గృహనిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించాకే ఇప్పుడున్న ఇళ్లను తొలగించాలనేగాని ఉన్నఫలంగా తొలగించడం అన్యాయమని అన్నారు. ఇప్పుడు వీరు ఎక్కడికెళ్లగలని, పైగా ఇళ్ల స్థలాల పంపిణీ విషయం కోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు. పేదల ఇళ్లను తొలగించడం ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పాతూరు గ్రామ శాఖ కార్యదర్శి డి.రాజేంద్రబాబు, తెలుగు యువత నాయకులు సంకురు నాని పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి : సిఐటియు

పెదనందిపాడులో మాట్లాడుతున్న నేతాజి

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

కార్మికుల హక్కులను కాలరాయడమే కాకుండా పోరాటాలపైనా ప్రభుత్వాలు నిర్బంధాలకు దిగుతు న్నాయని, వీటిని ఐక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పిలుపిచ్చారు. మండల కేంద్రమైన పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో పి.భువనేశ్వరి అధ్యక్షతన సోమవారం నిర్వహి ంచిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డికి కార్మికుల సమస్యలను చర్చించే సమయం లేకపోయిందన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవటమే తోనే కాలక్షేపం చేస్తున్నాయని, ప్రజా సమస్యలు పట్టడం లేదని విమ ర్శించారు. స్కీమ్ వర్కర్లందరికీ పనిభారం పెంచుతూ వారిని వేధింపులు గురిచేయడం దుర్మార్గమన్నారు. ఇదే తీరు కొనసాగితే ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకులు కె.నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు నోరు మెదపకపోవడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం జనసేన పార్టీలు కూడా మోడీ అడుగులకు మడుగులొత్తుతూ సమర్థించటం రాష్ట్ర ప్రజలను మోసం చేయటమే అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.సరిత, నాయకులు శ్రీదేవి, తేరేజమ్మ, ధనలక్ష్మి, సరళ, జాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

అసంఘటిత రంగ కార్మికులకు రూ 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, వారికి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం విస్తృత సమావేశం సిహెచ్ సుశీల అధ్యక్షతన తుళ్లూరులో నిర్వహించారు. నేతాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజధానిలో పారిశుధ్య కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదని అన్నారు. రాజధాని పారిశుధ్య కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్లోకి తీసుకొని పని భద్రత కల్పించాలని, జీతం రూ.15 వేలు, మెడికల్ అ లవెన్స్ రూ.6 వేలు కలిపి రూ.21 వేలు ఇవ్వాలన్నారు. 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణభేరి సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ కార్మికులకు 18 నెలలుగా పెండింగ్ ఉన్న పిఎఫ్ చెల్లించకుండా తమకు సంబంధం లేదని సిఆర్‌డిఎ అధికారులు చెబుతున్నారని, వెంటనే జమ చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మికులను పనిలో నుండి తీసేస్తామనే బెదిరింపులు మానుకోకుంటే పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అత్యవసరమైన సెలవులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, కార్మికుల సమస్యలపై గ్రామాల నుండి గ్రామ పెద్దలు అధికారులకు ఫోన్ చేస్తే కో-ఆర్డినేటర్ నరసింహారావు దురుసుగా మాట్లాడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత పారిశుధ్య కార్మికులు గ్రామంలో ర్యాలీ చేశారు. నాయకులు సుఖవేణి, గోపిరాజు, కోటేశ్వరరావు, వీర్లంకమ్మ, మౌనిక, కొండమ్మ, దుర్గ, జోజి, శేషయ్య, ముత్యాలు, తిరుపతమ్మ, జ్యోతి, రూతమ్మ, అరుణ్ కుమార్, దేవి, రత్నకుమారి, లక్ష్మి, మార్తమ్మ, మరియమ్మ, రమణ, సిఐటియు నాయకులు పేరం బాబురావు పాల్గొన్నారు.

తుళ్లూరులో పారిశుధ్య కార్మికుల ప్రదర్శన

రూ.40కు కిలో ఉల్లిపాయలు

ప్రజాశక్తి - మంగళగిరి : స్థానిక నిడమర్రు రోడ్ మార్కెట్ యార్డ్ ఆవరణలోని రైతు బజార్లో ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న ఉల్లిపాయలను విక్రయిస్తామని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రమేష్ సోమవారం తెలిపారు. కిలో రూ.40 చొప్పున ఒక్కొక్కరికి రెండు కిలోలు అందిస్తామన్నారు. ఉల్లి ధరలు పెరిగిన తర్వాత తొలిసారిగా రైతు బజారుకు కర్నూలు నుంచి 50 కిలోలు ఉండే 25 ప్యాకెట్స్ దిగుమతి అయినట్లు చెప్పారు.

జిజిహెచ్‌లో సర్వీసు బ్లాక్ పనులకు మోక్షం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ఐదేళ్ల నుంచి మూలనపడ్డ సర్వీస్ బ్లాక్‌కు మోక్షం లభించింది. 2018లో సర్వీస్ బ్లాక్‌ను రూ.2.5 కోట్లతో చేపట్టగా కోవిడ్ కాలంలో పనులు నిలిచాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని రూ.7.50 కోట్లు మంజూరు చేశారు. ఈ బ్లాక్‌లో రేడియోలాజి విభాగాన్ని ఆధునికరించాలని నిర్ణయించారు. నిర్మాణ పనులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సర్వీస్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు పూర్తిగా రేడియాలజీ విభాగానికి కేటాయించనున్నట్లు చెప్పారు. సి.టి స్కాన్ పరికరం తరచూ మరమ్మతులకు గురవుతున్న దృష్ట్యా కొత్త పరికరం కొనుగోలుకు బడ్జెట్‌ను కేటాయించారని చెప్పారు.

కళ్లం రామిరెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి : గెలుపును స్వీకరించడం, ఓటమి అనుభవాన్ని తీసుకోవడం తన గెలుపుకు కారణమని మానస సరోవరం నిర్వాహకులు కళ్లం రామిరెడ్డి తెలిపారు. గత నెల 27, 28 తేదీల్లో దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో 72 ఏళ్ల వయసులో నాలుగు ఈవెంట్స్‌లో పాల్గొని నాలుగు మెడల్స్ సాధించినందుకు రామిరెడ్డిని సోమవారం తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్ పిరమిడ్ ధ్యాన మందిరంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి లేని వ్యక్తికి అనుభవం రాదని, అనుభవం లేని వ్యక్తికి జ్ఞానం రాదని చెప్పారు. సంతోషానికి పొంగిపోకుండా, దు:ఖానికి కుంగిపోకుండా, కష్టానికి వంగకుండా, కన్నీళ్లకు వెరవకుండా, భయానికి బెదరకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ధ్యాన మండలి వ్యవస్థాపకులు బిక్షమయ్య గురూజీ మాట్లాడుతూ సంకల్ప సిద్ధి ఉంటే అనుకున్నది ఎలా సాధించవచ్చో వివరించారు. జక్కా రాఘవరావు, ప్రకృతి ఉమామహేష్, వి.లక్ష్మణరావు, వి.మహేష్, డాక్టర్ శేషయ్య, శంకరరావు, శివ పాల్గొన్నారు.

సెయిన్ ఆన్స్‌లో ఎన్‌సిసి ఎన్‌రోల్‌మెంట్

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో విద్యార్థులకు ఎన్‌సిసి ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 10(ఎ) గరల్స్ బెటాలియన్ ఆఫీసర్స్ ఆశిష్ సయ్యద్, దిలీప్‌సింగ్ 42 మంది విద్యార్థినులు పాల్గొనగా 33 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి అభినందనలు తెలిపి, పలు సూచనలు చేశారు. ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ సుస్మిత, ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, ఆంగ్ల విభాగాధిపతి పి.సంధ్య పాల్గొన్నారు.

సాగుభూముల కోసం తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని మిగులు భూములు నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు సాగు చేసుకునేందుకు ఇవ్వాలని ఏపీ గిరిజన సం ఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ కోరారు. ఈ మేరకు తహశీల్దార్ ఏపూరి కుటుంబరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనం తరం, కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శ్రీను నాయక్ మాట్లాడుతూ యడ్లపాడు మండలంలో నిరుపేదలైన ఎస్సి, ఎస్టీ లకు సాగుచేసుకునేందుకు రెండెకరాల చొప్పున ఇవ్వాలని అన్నారు

కొమ్మాలపాటి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- క్రోసూరు

మండలంలోని దొడ్లేరు నుండి జిల్లా మైనార్టి కార్యదర్శి మొగల్ జాను ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా కేక్ కట్ చేశారు. క్రోసూరు నుండి సలాం ,శ్రీధర్ కు శాలువా కప్పి పుష్ప గుచ్చము అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుడిపాడు బాషా, సదా, ఏపూరి నాగేశ్వర రావు, మన్నెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడుకు అదనపు ఎస్ఐ

ప్రజాశక్తి - యడ్లపాడు

చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పరిధిలోని యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు అదనపు ఎస్ఐగా కె శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా హెడ్‌క్వార్టర్ నరసరావుపేటలో స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. కొత్తగా వచ్చిన అదనపు ఎస్ఐ శ్రీనివాసరావుకు ఇక్కడి ఎస్ఐ పి సురేష్, సిబ్బందితో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దొంగ వాహనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మాచర్ల

మెటారు సైకిలు దొంగతనాలు చేసే వారు రిపేరుకు, అమ్మేందుకు మెకానిక్‌ల వద్దకు వస్తుంటారని వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అర్బన్ సిఐ పి శరత్‌బాబు సూచించారు. సోమవారం అర్బన్ పోలీసుస్టేషన్‌లో ద్విచక్ర వాహనాల మెకానిక్‌లతో సమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ పట్టణం, పరిసర ప్రాంతాలలో దిచక్రవాహనాలు దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని ఆరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.దొంగలతో చేతులు కలపొద్దని మెకానిక్‌లను హెచ్చరించారు. సమావేశంలో అర్బన్ ఎస్.ఐలు సౌందర్ రాజన్, అరుణరెడ్డి, రంగారావు పాల్గొన్నారు.

10న సామాజిక పెన్షనర్ల సదస్సు

ప్రజాశక్తి - నరసరావుపేట

సామాజిక పెన్షన్లను పెంపుదల చేయాలని కోరుతూ విజయవాడలో ఈ నెల 10న రాష్ట్ర సదస్సు జరుగు తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. సామాజికపెన్షన్ దారుల ఆధ్వర్యంలో స్థానిక 18వ వార్డు సచివాలయంలో అడ్మిన్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. సదస్సుకు పెన్షన్ దారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పల్నాడును కరువు జిల్లాగా ఎందుకు ప్రకటించరు?

- యుద్ధ ప్రాతిపదికన కరువు నివారణ చర్యలు తీసుకోండి
- సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ డిమాండ్ - స్పందనలో వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిఆర్ఒ కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పల్నాడు జిల్లాలో కరువు నెలకొందని, 40 శాతం పైగా భూముల్లో పంటలేమీ వేయకపోగా వేసిన వాటిల్లో ఎక్కువ శాతం ఎండిపోతున్నా కరువు జిల్లాగా ఎందుకు ప్రకటించడం లేదని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. ఈ మేరకు స్పందనలో డిఆర్ఒకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాలు చూపించి పల్నాడు జిల్లాలో ఒక మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని, ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులు సాగు చేసిన పంటలు నష్టపరిహారం అంచనా వేసి కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు లేక రైతులతో పాటు కూలీలు కూడా ఇబ్బందులు పడుతున్నా రని ప్రస్తుతం పంటల సాగు చేస్తున్న వారిలో 70 శాతం మందికి పైగా కౌలు రైతులు ఉన్నారని, వారికి రుణమాఫీ చేయాలని కోరారు. పనులు లేక రైతులు వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చౌక దుకాణాల ద్వారా బియ్యంతో పాటు ఇతర నిత్యావసరాలను సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం ఒక మోస్తరుగా కురిసిన వర్షాలతో ఎటువంటి ప్రయోజనం లేదని, మొక్కజొన్న ఇప్పటికే పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. మొక్కజొన్నకు 20 రోజుల క్రితం నీరు ఇచ్చి ఉంటే కనీసం పెట్టుబడులు వచ్చేవన్నారు. మిర్చి, పసుపు తదితర ఆరుతడి పంటలు సాగుచేసిన రైతులకు ఆరుతడి పంటలకు నీరు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ద్వారా ఆయా గ్రామాలలో సాగుచేసిన పంటలను నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. ఆరుతడి పంటలకు నీరిచ్చి కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే అయినా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. తాగునీటి అవసరాలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి విడుదల చేసే నీటిని పొలాలకు మళ్లించరాదని చెబుతున్న అధికారులు ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలన్నారు. వ్యవసాయ పనులు లేక కూలీలు వలస బాట పడుతున్నారని, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డి.శివకుమారి, షేక్ సిలార్ మసూద్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష' సిఫార్సులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ శివశంకర్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కింద రెఫరెల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో జిజిహెచ్, ఎంపానల్ అయిన ఆసుపత్రులకు రెఫరెల్స్ చేసిన కేసులను దగ్గరుండి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించి, మందులను ఉచితంగా అందించడం, ప్రభుత్వ ఆరోగ్య ఆసరా అందించాలని ఆదేశించారు. వైద్యఆరోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, తదితర సిబ్బందిని మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో లెప్రసీ, అనీమియా, టీబి కేసులు జీరో కావాలని, జిల్లాలో ఒక కేసు ఉండకుండా చూసేందుకు అవసరమైన యాక్షన్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.

పరిశ్రమల కల్పనకు మౌలికసదుపాయాలు

జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న పథ కాలు, పనులను పూర్తి చేయాలని కలెక్టర్ శివశంకర్ అన్నారు. జిల్లాలో పరి శ్రమ లకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ వంటి మౌళిక సదు పాయాల కల్పన కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ నిమిత్తం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

'బంగారు తల్లి'పై సమీక్ష

బంగారు తల్లి కార్యక్రమం పై మండల ప్రత్యేక అధికారుల తో జిల్లా కలెక్టర్ శివశంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆడపిల్లల్లో (ఎనీమియా) రక్త హీనత శాతం తగ్గించడానికి టీచర్లు, నర్సులు ఎంతమంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

సబ్‌ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట స్థానిక కోటప్పకొండ రోడ్డులో పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్తమానికి గిరిజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటయ్య నాయక్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీతో కుమ్మక్కై ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలకు వ్యతిరేకంగా అనేక చట్టాలకు అనుకూలంగా మద్దతు ప్రకటించింది. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని సావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీను నాయక్, మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్, మస్తాన్ వలి, గిరిజన నాయకులు రావుల కొండలు, సాంబయ్య ,వెంకట్రావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు డాక్టర్ పొనుగుపాటి పూర్ణచంద్రరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకష్ణ, పిడి ఎం నాయకులు వై. వెంకటేశ్వరరావు, జి. రామకష్ణ రాంబాబు, మస్తాన్ వలి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అక్రమాలు : టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఓటర్ల జాబితాలలో అక్రమాల ద్వారా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న వైసిపికి అండదండలు అందించేలా అధికారులు వ్యవహరించడం దుర్మార్గమని నరసరావుపేట టిడిపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అనేక అక్రమాలు వెలుగు చూశాయని తెలిపారు.

నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో విద్యా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడ ఈ ప్రాంతం పట్ల సానుకూలంగా ఉన్నారని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలేజీలో సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వరికపూడిశెల ఎత్తిపోతల పథకం శంఖుస్థాపనకు ఈ నెలలో రానున్నారని, ఆయన దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్ళి పిజి సెంటర్ సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మాచర్ల నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయం కూడ మంజూరైనట్లు తెలిపారు. సుమారు రూ 70 కోట్ల వ్యయంతో తాళ్ళపల్లి వద్ద పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కెసిపి జనరల్ మేనేజరు రమణ మాట్లాడుతూ కాలేజి అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహ మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కోండారెడ్డి, రిటైర్డు డిప్యూటి డిఇఓ రామక్రిష్టారావు, ఎం.ఇ.ఓ వేముల నాగయ్య, పూర్వ విద్యార్థులు కేళం ఆదినారాయణ, కోలా ఝాన్సి, పఠాన్ గౌస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన చెక్‌డ్యామ్‌ను నిర్మించండి

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి పంచాయతి పరిధిలోని జీవనది నాగులేరుగా పిలవబడుతున్న బ్రిటిష్ కాలంలో నిర్మించిన చెక్ డ్యాం గత ప్రభుత్వ హయాంలో నీరు-మీరు-చెట్టు పథకం కింద జరిపిన మట్టి తవ్వకాలవలన కొట్టుకుపోయిందని, దీనిని తిరిగి నిర్మించి సాగునీరు, తాగునీరు కొరత లేకుండా చేయాలని నగర పంచాయతి కమిషనర్ కు 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు బలహీన వర్గాల నాయకులు భూషణం చెన్నయ్య, మోమిన్ నాగులు మీరా, బెంజిమెన్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిజిహెచ్, తెనాలి ఆస్పత్రుల్లో ఆరోగ్య సురక్ష సహాయ కేంద్రాలు

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో వైద్యసేవల నిమిత్తం రిఫర్ చేసిన వారికి అసౌకర్యం కలగకుండా వెంటనే వైద్యసేవలు అందించేందుకు గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి, తెనాలి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జెఎఎస్ ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక డాక్టరు , ఆరోగ్య మిత్ర , నర్సింగ్ సిబ్బంది , డేటా ఎంట్రీ అపరేటర్లు జెఎఎస్ ప్రత్యేక సహాయ కేంద్రాలలో అందుబాటులో ఉంటారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో వైద్యులు రిఫర్ చేసిన వారికి పూర్తి స్థాయిలో ఆసుపత్రిలో వైద్యసేవలు పొందేలా సహాయం అందిస్తారన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో జెఎఎస్ ప్రత్యేక సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఫోన్ నెం 9849903089, తెనాలి జిల్లా ఆసుపత్రిలో జెఎఎస్ ప్రత్యేక సహాయ కేంద్రం మాతా శిశు విభాగం సమీపంలో ఫోన్ నెం 9247213262 ఏర్పాటు చేశారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలోని వైద్యులు తదుపరి వైద్యసేవలు నిమిత్తం రిఫర్ చేసిన వారు జెఎఎస్ ప్రత్యేక సహాయ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యసేవలు పొందవచ్చుని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

'ఆరోగ్య సురక్ష' వైద్య సేవలపై కలెక్టర్ సమీక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో వైద్యులు రిఫర్ చేసిన వారికి పూర్తి స్థాయిలో ఆసుపత్రిలో వైద్యసేవలు అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని వైద్యఆరోగ్య శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వైద్యఆరోగ్యశాఖ, ఐసిడీఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో కంటిశస్త్ర చికిత్సలకు రిఫర్ చేసిన వారికి రిఫరల్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రోగులను వాహనాలలో ఆసుపత్రులకు తీసుకువెళ్లాలని, చికిత్స అనంతరం తిరిగి వారిని ఇంటి వద్దకు చేర్చాలని సూచించారు. డిసెంబర్ 15 నాటికి ఈ కార్యక్రమాలన్నీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. పౌష్టికాహారం లోపం, రక్తహీనత సమస్యలున్న వారికి సంపూర్ణ పోషణ కిట్లను అందించాలని, జీరో ఎనీమిక్ కేసులు దిశగా ప్రయత్నించాలన్నారు. డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ శ్రావణబాబు మాట్లాడుతూ బీపీ పరీక్ష పరికరాలను వెయ్యి కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రతి పిహెచ్‌సిలో ఒకటి అదనంగా వుండేటట్లు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్‌కు చెప్పారు. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనానికి కాల్స్ సరిగా రావడం లేదని తగు చర్యలు చేపడతామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఐసిడీఎస్ పీడీ ఉమాదేవి, డిఐపిఎం డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్ పాల్గొన్నారు.

సురక్ష క్యాంపులను సందర్శించిన మేయర్, ఎమ్మెల్యే

నగరంలోని ఏ.టి అగ్రహారం జీరో లైన్‌లో మాన్యం వద్ద, చుట్టుగుంట సెంటర్‌లోని పోలేరమ్మ తల్లి గుడి వద్ద ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష క్యాంపులను ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు సందర్శించారు. కార్పొరేటర్లు అందుగుల సంతోష్, అడకా పద్మావతి, గేదెల నాగారంగమణి రమేష్,డాక్టర్లు, ఆశా వర్కర్స్, నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఫిట్‌జోన్ జిమ్‌లో శిక్షణ పొందిన వారికి పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి: పెదకాకాని మండలం తక్కెళ్ళపాడులో ఇటీవల జరిగిన గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మంగళగిరిలోని ఫిట్‌జోన్ జిమ్‌లో శిక్షణ పొందుతున్న వారు 17 పతకాలు సాధించారని కోచ్ షేక్ సంధాని సోమవారం తెలిపారు. మహిళల సబ్ జూనియర్ విభాగంలో పి.అంజలి, పి.శ్రావణి బంగారు పతకాలు, జూనియర్ విభాగంలో షేక్ రుక్సానా, షేక్ షబీనా బంగారు పతకాలు, పి.అంజలి కాంస్య పతకం, పి.శ్రావణి బంగారు పతకం, సీనియర్ విభాగంలో ఎస్‌కె ఆసియా రజత పతకం, ఎస్‌కె రుక్సానా బంగారు పతకం, పి.అంజలి కాంస్య పతకం, పి.శ్రావణి బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. పురుషుల సబ్ జూనియర్ విభాగంలో జి.హేమవర్ధన్ బంగారు పతకం, జి.శివవీరయ్య రజత పతకం, జూనియర్ విభాగంలో జి.నాగేంద్రబాబు కాంస్య పతకం, జి.శివ వీరయ్య బంగారు పతకం, జి.హేమ వర్ధన్ రజత పతకం, సీనియర్ విభాగంలో శివవీరయ్య, జి.హేమవర్ధన్ బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. వీరిని జాతీయ వెయిట్ లిఫ్టర్ కొమ్మాకుల విజయభాస్కర్‌రావు, బి.ప్రసాద్, సీనియర్ పవర్ లిఫ్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు అభినందించారు.

పర్యావరణ హితంగా దీపావళి

ప్రజాశక్తి-తెనాలి : పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని దీపావళి వేడుకలు జరుపుకోవాలని కోరుతూ 'స్వచ్ఛ దీపావళి-శుభ దీపావళి' పేరిట పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. పురపాలక సంఘం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల్లో కొనసాగింది. ర్యాలీనుద్దేశించి శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, సిబ్బంది మాట్లాడుతూ వాయుకాలుష్యాన్ని నివారించేందుకు రసాయనాలతో కూడిన మందుగుండు సామగ్రి ఉపయోగించవద్దని కోరారు. ప్లాస్టిక్ వనియోగాన్ని కూడా తగ్గించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, శ్వాసకోశ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్, వై.అనుపమ, ఎం.సుబ్బారావు, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ జి.శ్రీనివాసరావు, పి.సుధాకర్, శానిటరి సెక్రటరీలు కె.నాగరాజు, ఎ.ఉమామహేశ్వరరావు, టి.శ్రీనివాస్, ఎన్.నరేష్‌బాబు, డిఎస్ఓ షరీఫ్, నగర దీపికలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు రూ.6 వేలు ఇస్తున్నారని, కుటుంబ పోషణకు ఇది ఏ మాత్రమూ సరిపోదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజి అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్మికులతో సోమవారం నిర్వహించిన సమావేశానికి గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు డి.నరసింహారావు అధ్యక్షత వహించారు. శివాజీ మాట్లాడుతూ సబ్బులు, నూనె, యూనిఫామ్, మాస్కులు ఇవ్వాలన్నారు. పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని పంచాయతీలకు కలిపి ఒక ఇన్‌ఛార్జి మాత్రమే ఉన్నారని, కొన్ని పంచాయితీలో కార్యదర్శులు లేరని, దీంతో నిర్వహణ సరిగా ఉండడం లేదని చెప్పారు. సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లినా అధికారులు అందుబాటులో ఉండడం లేదని విమర్శించారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

ఎ1 అబ్బాస్ స్టూడియో యూనిసెక్స్ సెలూన్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

బ్రాడీపేట 1/18లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎ1 అబ్బాస్ స్టూడియో యూనిసెక్స్ హెయిర్ సెలూన్ ప్రారంభమైంది. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ1 బేకరీ వరల్డ్ మాదిరే ఈ సెలూన్ కూడా విజయవంతంగా సాగాలని, యువత ఆభిమానాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రొప్రైటర్ ఎమ్‌డి అబ్బాస్ మాట్లాడుతూ యువతీ, యువకులకు నచ్చేలా సేవలు అందిస్తామని, అందరికీ అందుబాటు ధరల్లోనే నూతన ట్రెండ్స్‌కు అనుగుణంగా హెయిర్ డ్రస్ మోడల్స్‌ను చేస్తామని చెప్పారు. తమ సేవలను యువతతోపాటు మహిళలు, పురుషులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి.చైతన్య, ఆలియా, రవీంద్ర పాల్గొన్నారు.

సెలూన్‌లో ఎమ్‌డి అబ్బాస్‌తో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, కార్పొరేటర్ ఆచారి తదితరులు

వ్యాపారులు ట్రేడ్ లైసెన్సులు కలిగి ఉండాలి

ప్రజాశక్తి-తెనాలి : వ్యాపార కూడళ్ళలో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వ్యాపారుల లైసెన్సులు పరిశీలించారు. లైసెన్సులు లేనివారికి, రెన్యువల్ చేయించుకోని వారికి నోటీసులు అందించారు. వాస్తవానికి ఫిబ్రవరి నెలాఖరులోగానే లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవాల్సి ఉండగా, ఇంకా కొందరు వ్యాపారులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహించటం చట్ట విరుద్ధమన్నారు. తక్షణమే లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవాలని, కొత్తగా అవసరమైన వారు లైసెన్సులు పొంది పురపాలక సంఘ ఆదాయానికి సహకరించాలని కోరారు.

అలరించిన సీతారామ గానసభ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : శాస్త్రీయ సంగీత ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక కొత్తపేట పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో సీతారామ గానసభ జరిగింది. నవంబర్ 06 నుండి నవంబర్ 10 వరకు సంగీత ఉత్సవాలు కొనసాగుతాయని సీతారామ గానసభ అధ్యక్షులు పిరాట్ల రమణి తెలిపారు. కేరళకు చెందిన ప్రముఖ గాత్ర విద్వాంసులు వివేక్ మొజికులమ్ తన గాత్ర కచేరితో ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలు ఆలపించారు. పప్పు జ్ఞానదేవ్ వయోలిన్ అందించగా కెవి రామకష్ణ మదంగంతో శ్రోతలను అలరించారు.

వైసిపి అక్రమాలంటూ టిడిపి ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తమ పార్టీ కార్యకర్తలు,నాయకుల ఓట్లను తొలగించేందుకు వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని టిడిపి నాయకులు ఆరోపించారు. 3,4,5, 32 డివిజన్లలో టిడిపికి చెందిన ఓట్లను తొలగించేందుకు అక్రమంగా ఫారం-7 దరఖాస్తులు సమర్పించడంపై ఆపార్టీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్ తదితరులు కార్పొరేషన్ ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 3,4 తేదీల్లోనే 1100 ఓట్ల తొలగింపునకు వైసిపి నాయకులు దరఖాస్తులు ఇచ్చారని చెప్పారు. యాభై ఏళ్లుగా కొరిటపాడులో నివాసం ఉంటున్న తన పేరును తొలగించేందుకు దరఖాస్తు ఇచ్చారని కె.కోటేశ్వరరావు తెలిపారు. వైసిపి నాయకుల ఒత్తిడికి తలొగ్గి టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అధికారులను వారు హెచ్చరించారు.

పోలీసుల తీరుపై విమర్శలు

ప్రజాశక్తి-దుగ్గిరాల : మండలంలోని గొడవర్రులో గత నెల 9వ తేదీన జరిగిన ఘర్షణలో ఒక గ్రూపునకు చెందిన ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం తెనాలి కోర్టుకు హాజరుపరచగా, 14 రోజులు రిమాండ్ విధించారు. ఇరు వర్గాల మధ్య ద్విచక్ర వాహనాలు నిలిపే స్థలం విషయంలో ఘర్షణ జరిగింది. రెండు వర్గాల వారు పరస్పరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందారు. అయితే పోలీసులు మాత్రం ఏకపక్షంగా వ్యవహరించి తెలుగుదేశం పార్టీ అభిమానులపై కేసు నమోదు చేశారని, అధికార వైసిపికి కొమ్ము కాస్తున్నారని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. టిడిపి వారి మెడికల్ సర్టిఫికెట్లు రాలేదని వైసిపి వారి వచ్చాయని సాకులు చెబుతున్నారు. రెండు వర్గాలవారు ఒకేసారి ఆసుపత్రిలో చికిత్స పొందారు ఇన్చార్జి ఎస్ఐ ఎం శివ నాంచారయ్య కేసును నమోదు చేశారు.

చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో సోమవారం తెలుగుదేశం కార్యాలయం వద్ద చిరు వ్యాపారి మునిపల్లి రామస్వామికి తోపుడు బండిని టిడిపి నాయకులు అందజేశారు. చిరు వ్యాపారం చేసుకునే తనకు తోపుడు బండి లేకపోవడంతో అద్దె బండిపై వ్యాపారం చేసుకుంటూ జీవనం చేసుకుంటున్నానని లబ్ధిదారుడు రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వంరావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బి రుదుగడ్డ రమేష్, తెలుగు రైతు తాడేపల్లి మండల కార్యదర్శి శేషంశెట్టి శ్రీనివాసరావు, క్రిస్టియన్ సెల్ కార్యదర్శి కుక్కమళ్ళ వేలంగిని, కొమోజి కృష్ణబాబు, తెలుగు మహిళ గ్రామ అధ్యక్షురాలు దాశెట్టి అరుణ పాల్గొన్నారు.

స్పందనకు 6 అర్జీలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందనకు 6 అర్జీలు అందినట్లు తహశీలాల్దార్ శ్రీకాంత్ కేదర్నాథ్ తెలిపారు. 1- బి అడంగల్ -3,హౌస్ సైట్ -2, సర్వే -1 మొత్తం -6 అందినట్లు చెప్పారు. అర్జీలను ఆయా శాఖలకు పంపి సత్వరమే పరిష్కరిసామని అన్నారు.

నేడు మహిళల కొరకు నీరు-నీటి కొరకు మహిళలు

ప్రజాశక్తి-తెనాలి : కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు అమృత్ 2.0 ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన 'మహిళల కొరకు నీరు-నీటి కొరకు మహిళలు' కార్యక్రమాన్ని మంగళవారం విఎస్సార్ కళాశాల రోడ్డులోని మున్సిపల్ వాటర్ వర్క్స్ వద్ద నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎం.జస్వంతరావు తెలిపారు. నీటిశుద్ధిలో అమలౌతున్న వివిధ దశలు, సురక్షితమైన తాగునీటని అందించేందుకు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు.

చేనేత వస్త్రధారణతో విధులకు హాజరైన జిల్లా కలెక్టర్ శివశంకర్, ఇతర అధికారులు

చేనేత వస్త్రాలతో విధులకు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాకు చెందిన అధికారులంతా నెలలో మొదటి సోమవారం తప్పనిసరిగా చేనేత వస్త్రాలను ధరించి తమ కార్యాలయాలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ సహా జిల్లా అధికారులు చేనేత వస్త్రాలను ధరించారు. చేనేత రంగానికి ప్రోత్సాహం ఇచ్చే ఉద్దేశంతో ఈ దిశగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ తదితరులు

చలపతి ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు సదర్‌ల్యాండ్ గ్లోబల్ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ పి.దుర్గ, ఇతర సిబ్బంది ఎంపిక ప్రక్రియలో భాగంగా రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్లు, హెచ్ఆర్ రౌండ్స్ నిర్వహించి, ప్రతిభ చూపిన 45 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు రూ.2.5 లక్షల నుండి రూ.3 లక్షల వార్షిక వేతనం పొందుతారన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవటానికి శిక్షణ ఇవ్వటంలో కళాశాల యాజమాన్యం ఎప్పుడు ముందు ఉంటుందన్నారు.

వివిఎల్ఎస్ఐ రంగంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-గుంటూరు

వివిఎల్ఎస్ఐ డిజైనింగ్ అంశంపై పుల్లడిగుంటలోని మల్లినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో అహల్య ఫౌండేషన్ ఫౌండర్, మినిస్ట్రీ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ బిఇఎంఎల్ శివమకుటం పాల్గొని ప్రసంగించారు. భారత ప్రభుత్వం యంగ్ ఇంజినీర్స్‌కు మేక్‌ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా ఎన్నో ఇన్నోవేషన్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. భవిష్యత్ అంతా వివిఎల్ఎస్ఐ రంగానిదేనని అన్నారు. వివిఎల్ఎస్ఐలో ఎమర్జింగ్ ట్రెండ్‌లు, ఐఒటి ప్రారంభించిన పరికరాల కోసం ఆప్టిమైజ్ చేయబడిన చిప్‌లను రూపొందించటం, సమర్థవంతమైన డైటా కమ్యూనికేషన్, తక్కువ విద్యుత్ వినియోగం, మెరుగైన భద్రతను నిర్ధారించటంపై దృష్టి సారించాయని వివరించారు. ఆ రంగంలో నైపుణ్యం సాధించాలన్నారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ డి.విజయసారధి, ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి స్పందనలో అందించే అర్జీలను సకాలంలో, నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుండి 154 అర్జీలు స్వీకరించారు. తొలుత పెండింగ్‌లో ఉన్న పిటిషన్లపై సమీక్షించి, అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రవీంద్ర, ట్రైనీ కలెక్టర్ కె.స్వాతి, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, గుంటూరు ఆర్‌డిఒ పి.శ్రీఖర్, జెడ్పీ సిఇఒ మోహనరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ వేధింపులను అరికట్టాలి

ప్రిన్సిపాల్ వేధింపుల వల్ల తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నామని స్థానిక విద్యానగర్‌లోని ఐటిఐ కాలేజి విద్యార్థులు స్పందనలో ఫిర్యాదు చేశారు. విద్యార్థులను అసభ్యంగా దూషించటం, పరీక్షలు రాయనివ్వం అని, హాల్ టిక్కెట్ ఇవ్వం అని ప్రిన్సిపాల్ సంజయ్ బెదిరించటం వల్ల ప్రతిరోజూ మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. పాత ప్రిన్సిపాల్ వెళ్లే ముందు తమకు చంద్రమోహన్‌ను ప్రిన్సిపాల్‌గా నియమించారని, కానీ సంజయ్ ఫాదర్ ప్రిన్సిపాల్‌గా వచ్చి అధికారం చెలాయిస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను వేధిస్తున్నారని చెప్పారు. సెలవులు అడిగితే టార్గెట్ చేస్తున్నారని, ఒకరోజు సెలవు పెడితే మరుసటిరోజు కళాశాలకు వచ్చినా ఆబ్‌సెంట్ వేస్తున్నారని తెలిపారు. మా తల్లిదండ్రులతో కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫీసు పనులు విద్యార్థులతో చేయిస్తున్నారన్నారు. పుస్తకాల కోసం రూ.13 వేలు చెల్లించామని, దానికి తగ్గ బుక్స్ అందించలేదని, రసీదు కూడా ఇవ్వలేదన్నారు. కావున తమకు న్యాయం చేయాలని, ప్రిన్సిపాల్ వేధింపుల నుండి తమను కాపాడాలని విద్యార్థులంతా సంతకాలతో కూడిన ఫిర్యాదును స్పందనలో అందజేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబిసి మహిళలకు అన్యాయం

మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు అన్యాయం జరుగుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. ఈ మేరకు స్పందనలో బిసి సంక్షేమ సంఘం నాయకులు స్పందనలో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒబిసి మహిళా కోటా తేల్చకుండానే మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపటం అన్యాయమన్నారు. దీని వల్ల 50 శాతంపైగా ఉన్న ఓబిసి మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. 15 శాతంగా ఉన్న ముస్లిమ్ మైనార్టీలకూ అన్యాయం జరిగిదందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఒబిసి మహిళలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని, త్వరలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కూడా ధర్నా చేస్తామన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు కూడా ఒబిసి మహిళా రిజర్వేషన్ తేల్చకుండా మహిళా రిజర్వేషన్ బిల్లులు ఓటు వేయటం దుర్మార్గం ఆన్నారు. పార్లమెంట్‌లో ఓటు వేసి, రాష్ట్రంలో ఇక్కడికి వచ్చి మోసపూరితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.మహేష్, నగర అద్యక్షులు కె.విజయభాస్కర్, దుగ్గిరాల మండలం మహిళా అధ్యక్షురాలు ఎం.నాగదుర్గ, మంగళగిరి పట్టణ మహిళా కార్యదర్శి జయలక్ష్మి, మైనార్టీ నాయకులు నాగుల్ మీరా పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

జిఎంసి స్పందనకు 23 ఫిర్యాదులు

ప్రజల నుండి స్పందనలో అందే ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కారం చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ఇన్‌ఛార్జి) సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించగా 23 ఫిర్యాదులు అందాయన్నారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 4, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగం 2 ఫిర్యాదులు అందాయని, వీటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీప్లానర్ కోటయ్య, మేనేజర్ శివన్నారాయణ, ఎసిపిలు, ఎస్ఎస్‌లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

చదరంగంలో స్టెమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బ్రాడీపేటలోని బాలానంద కేంద్రంలో ఆదివారం నిర్వహించిన చదరంగం పోటీల్లో స్టెమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. బాలికల సబ్ జూనియర్స్ విభాగంలో ఎం.లాస్యశ్రీ మూడోస్థానం, జూనియర్స్ విభాగంలో కె.ఆరాధ్య రెండో స్థానం, టి.అమృత వర్షిణి మూడోస్థానం సాధించారు. సీనియర్స్ విభాగంలో ఎన్.వర్షిత రెండో స్థానం, ఎండి.నఫీనా మూడోస్థానంలో బహుమతులు సాధించారు. బాలురు సబ్ జూనియర్స్‌లో జె.ధృవ్ ఐదోస్థానం, సీనియర్స్ విభాగంలో కె.కార్తికేయ ఐదో స్థానం సాధించారన్నారు. విజేతలతోపాటు కోచ్ విజయ్‌కుమార్‌ను ఫాదర్ భరత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జయశీలి, రమాదేవి, మోనిక అభినందనలు తెలిపారు.

చెక్కు అందచేస్తున్న తులసీ యోగీష్

కిడ్నీ బాధితుడికి తులసి యోగీష్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుంటూరు

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తులసీ యోగీష్ సోమవారం యోగి భవన్‌లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మేడిశెట్టి రాంబాబు అనే 27 ఏళ్ల వ్యక్తికి కిడ్నీ డయాలసిస్ కోసం, జూపిటర్, స్ప్రిన్థిల్ ఆపరేషన్ కోసం రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ నగదును బాబు చిన్నమ్మ పోకల శివలక్ష్మి కుమారికి అందచేశారు. రాంబాబు చిన్న వయస్సులోనే కిడ్నీ వ్యాధి బారిన పడటం, రెండు నెలల క్రితమే ఈ పేషెంట్ తల్లి కూడా కిడ్నీ వ్యాధితో మరణించటం కలచివేసిందన్నారు. కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి అప్పిశెట్టి రంగారావు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి-తెనాలి

విత్తనం నుంచి పంట దిగుబడి వరకు రైతులకు సేవలందించాలన్న లక్ష్యంతో మండలంలోని అంగలకుదురులో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాన్ని ఢిల్లీకి చెందిన నేషనల్ బోర్డ్ ఫర్ క్వాలిటీ ప్రమోషన్ బృందం సోమవారం పరిశీలించింది. రైతులకు అందుతున్న సేవలను బోర్డు ప్రతినిధులు అమిత్ సింగ్, సౌరభ్ సుమన్ తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సచివాలయాన్ని, ఆర్బీకే పరిధిలో ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ ఇచ్చేందుకు బృందం పరిశీలించినట్లు ఎంఎవో చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, ఏడిఏ ఎన్.ఉషారాణి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనిలతకు వల్లూరి పౌండేషన్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరుకు చెందిన సంఘ సేవకురాలు జుత్తిగ శ్రీనిలతకు వల్లూరి ఫౌండేషన్ అవార్డు అందచేసింది. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో వల్లూరి ఫౌండేషన్ కళాకారులకు, వ్యాపారవేత్తలకు, సంఘసేవకులకు అవార్డులు ప్రదానం చేసింది. గ్లోబల్ హ్యూమన్ రిసోర్స్ అసోసియేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ లైన్‌బాబు మిరియం ముఖ్య అతిథిగా హాజరై అవార్డులు అందచేశారు. జుత్తిగ శ్రీనిలత 20 ఏళ్లుగా పేదలకు, మహిళలకు, వికలాంగులకు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో ఉచితంగా మహిళలకు దాదాపు 3500 మందికి శిక్షణిచ్చినట్లు చెప్పారు. ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించటం అభినందనీయం అన్నారు. శ్రీనిలత మాట్లాడుతూ ఈ అవార్డును తన బాధ్యత మరింత పెంచిందన్నారు. పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు.

అవార్డు అందుకుంటున్న శ్రీనిలత